నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శనివారం 28 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 28, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12




## అభివృద్ధికే మా ఓటు..

- మేమంతా పోచారం వెంటే..
- పలు కుల సంఘాల మద్దతు
- భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానాలు
- బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజాబలం

-3 లో..

## మరోసారి ఆశీర్వదించండి

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల
- నగరంలో విస్తృత ప్రచారం
- సీఎం కేసీఆర్‌తోనే ముదిరాజ్‌లకు న్యాయం
- రెడ్డిలకు ఉన్నత పదవులు కట్టిబెట్టింది బీఆర్ఎస్సే
- ఆత్మీయ సమ్మేళనాల్లో బిగాల

మధ్య పేజీల్లో

కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి





నగరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాను ఆప్యాయంగా హత్తుకుని పలుకరిస్తున్న వృద్ధురాలు

-వివరాలు IV లో..

# కారు..జోరు

## బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- ఖాళీ అవుతున్న ప్రతిపక్ష పార్టీలు
- కాంగ్రెస్, బీజేపీని వీడి గులాబీ గూటికి..
- కామారెడ్డిలో వందలాది మంది చేరిక
- కారెక్కిన మాజీ ఎమ్మెల్యే జనార్దన్‌గౌడ్
- మంత్రి వేముల ఆధ్వర్యంలోనూ జాయినింగ్స్
- రూరల్, ఆర్మూర్, బోధన్‌లోనూ బీఆర్ఎస్‌లోకి వలసలు
- సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యేలు బాజిరెడ్డి, జీవన్‌రెడ్డి, షకీల్

**ఉమ్మడి జిల్లాలో** 'కారు' జోరు కొనసాగుతున్నది. నిత్యం వేలాది మంది చేరికలతో 'గులాబీ' పార్టీ గుబాళిస్తున్నది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ ఖాళీ అవుతుంటే, బీఆర్ఎస్ మరింత బలోపేతమవుతున్నది. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలను వీడి వేలాది మంది గులాబీ గూటికి చేరగా, తాజాగా శుక్రవారం కూడా బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగాయి. మాజీ ఎమ్మెల్యే బి.జనార్దన్‌గౌడ్ కాంగ్రెస్‌ను వీడి కారెక్కారు. మంత్రి కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డిలోనూ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో 300 మందికి పైగా పార్టీలో చేరారు. అటు, బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల సమక్షంలో వందలాది మంది బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బోధన్ నియోజకవర్గాల్లోనూ వలసలు కొనసాగాయి. కాంగ్రెస్, బీజేపీలను వీడి బీఆర్ఎస్‌లో పెద్దసంఖ్యలో చేరగా.. ఎమ్మెల్యేలు బాజిరెడ్డి, జీవన్‌రెడ్డి, షకీల్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 27

వివరాలు 3 లో

## చెదురుతున్న హస్తరేఖలు

### కాంగ్రెస్‌లో లుకలుకలు

- నియోజకవర్గాల్లో పెరిగిన అసమ్మతి రాగాలు
- వరుసగా కారెక్కుతున్న కాంగ్రెస్ నాయకులు
- ఐదు చోట్లనే అభ్యర్థుల ప్రకటన
- షబ్బీర్ అలీకి 'రెండో'సారీ నిరాశే



**అసెంబ్లీ** ఎన్నికల వేళ హస్తం పార్టీకి షాక్‌ల మీద షాకులు తగులుతున్నాయి. క్యాడర్ చేజారుతుండడంతో ఖాళీ అవుతున్న కాంగ్రెస్.. అంతర్గత లుకలుకలతో సతమతమవుతున్నది. అభ్యర్థుల ఖరారులోనూ తడబడుతున్న ఆ పార్టీ.. కేవలం ఐదు చోట్లనే అభ్యర్థులను ప్రకటించి, మిగతా నాలుగింటిని పెండింగ్‌లో పెట్టింది. టికెట్ ఖరారు చేసిన స్థానాలతో పాటు మిగతా చోట్లా అసమ్మతి రాగాలు ఊపందుకుంటున్నాయి. కాంగ్రెస్ తీరు నచ్చని పార్టీ సీనియర్లు గులాబీ గూటికి చేరుతున్నారు.

– నిజామాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## తండాలను జీపీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

- ప్రజాఆశీర్వాద సభలో ఆర్మూర్ ఎమ్మెల్యే
- గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేసిన జీవన్‌రెడ్డి

-మధ్యపేజీల్లో..

